సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 23 | మే | 2024 | పేజీలు : 10




## నాంచారమ్మ జాతరకు వేళాయే

నేడు రామానుజాపురంలో జాతర

కాకతీయుల కాలంలో రామప్ప గుడి తో పాటు ఆలయం నిర్మాణం

నాలుగు రాష్ట్రాల నుండి రానున్న ఎరుకల కులస్తులు



2లో

## కాంగ్రెస్ నాయకులు పచ్చి మోసగాళ్లు



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలే

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు కావాలంటే

రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 22, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ నాయకులు పచ్చి మోసగాళ్లు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం వరంగల్, హనుమ కొండలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి మిగతా 2లో..

## రియల్ జోరు తగ్గిందా ?



అప్పులు చేసి రూ.కోట్లలో భూములపై పెట్టుబడి

ఇటు ప్లాట్స్ అమ్ముడు పోక అటు వడ్డీలు కట్టలేక

ఎన్నికల ప్రభావంతో తగ్గిన భూక్రయవిక్రయాలు

పసిడి రేట్లు పెరగడంతో బంగారంపై మోజు

8లో

పట్టభద్రుల ఉప ఎన్నికకు

## అన్ని ఏర్పాట్లు పూర్తి




ఉప ఎన్నిక పరిధిలో 59 పోలింగ్ కేంద్రాలు

పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సైతం సిద్ధం

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

5లో

## బొడ్రాయి ప్రతిష్టాపనలో మంత్రి శ్రీధర్ బాబు

2లో





## రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు జిల్లాకొక ఐఏఎస్‌ను నియమించి ఎప్పటికప్పుడు సమీక్ష

దలారులను నమ్మి రైతులు మోసపోవద్దు

అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

5లో

# బొ్రడాయి ప్రతిష్టాపనలో మంత్రి శ్రీధర్ బాబు

మల్హార్ 22 మేజర్ న్యూస్ సూర్య: మల్హార్ మండల కేంద్రమైన తాడిచేర్ల గ్రామ దేవతలు శ్రీబొ్రడాయి, శ్రీదేవి,భూదేవి,పోచమ్మ, పోతురాజుల విగ్రహ పునం ప్రతిష్టాపన చేసి సంవత్సరం గడిచిన సందర్భంగా గ్రామదేవతల మారు కొలుపుకునకు ముఖ్య అతిథులుగా తాడిచెర్ల గ్రామానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసన సభ వ్యవహారాల మంత్రి వర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటనలో భాగంగా మాట్లాడుతూ తాడిచేర్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, అలాగే తాడిచేర్ల నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి అటవీ ప్రాంతం గుండా రహదారి ఏర్పాటు చేస్తామని, సాద్యమైనంత తొందరగా డేంజర్ జోన్ ప్రాంతంలో ఉన్న ఇండ్లు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో భూపాలపల్లి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు దండు రమేష్, జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, మాజి సర్పంచ్ అశోక్ రావు, మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, సురేష్ రావు, యువ నాయకులు బొబ్బిలి రాజు, ఇందారపు ప్రభాకర్, బీర్నేని దుర్గాప్రసాద్ రావుల అంజి, జంజర్ల ప్రశాంత్ అర్ని రాజబాబు, ఇందారపు భూమయ్య, ఇందారపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శాపంగా అకాల వర్షాలు



వెంకటాపురం నూగూరు మే 22 మెజర్ న్యూస్ సూర్య: అకాల వర్షాలు వరి రైతుల పాలిట శాపంగా మారాయి. కోత దశలో ఉన్న పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో టైర్ల కోత మిషన్లతో ధాన్యం కోసేందుకు ఇబ్బందిగా మారింది. దీంతో వరి కోసేందుకు రైతులు చైన్ మిషన్లపై ఆధార పడుతున్నారు. టైర్ల కోత మిషన్లకు ఎకరాకు రూ. 2500 చెల్లించేవారమని, ఇప్పుడు చైన్ మిషన్లకు ఎకరాకు రూ. 7 వేలు చెల్లించాల్సి వస్తుందని, దీంతో అదనపు భారం పడుతుందని రైతులు లబోదిబమంటున్నారు.

# కాంగ్రెస్ నాయకులు పచ్చి మోసగాళ్లు



మొదటి పేజీ తరువాయి..

వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో విద్యుత్ కోతలు మొదలైనవని, మంగళవారం ఎంజిఎం ఆసుప్రతిలో 5 గంటలు విద్యుత్ నిలిచిపోయిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2 లక్షల రుణమాఫీ కాలేదని, రైతు బంధు రైతులకు రాలే దని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫి కేషన్ ఇవ్వలేదని పేర్కొన్నారు. వరికి 500 బోనస్ దక్కలేదన్నారు. రాష్ట్రంలో మోసాల పరంపర సాగుతుందని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు కావాలంటే రాకేష్ రెడ్డి ని గెలిపించాలని పిలుపు నిచ్చారు. 420 హామిలతో అధికారంలోకి వచ్చారని పేర్కొన్నారు. 24 అంతస్తుల ఆసుపత్రి నిర్మాణ పనులు నిలిచిపోయాయని, కొత్త పరిశ్రమలను తీసుక వచ్చే స్థాయి కాంగ్రెస్





నాయకులకు లేదన్నారు. ఉన్న కంపెనీలను కాపాడుకునే సత్తా కాంగ్రెస్ నాయకులు లేదని చెప్పారు. తీన్మార్ మల్లన్న లాంటి నాయకులు గెలిస్తే చట్ట సభ లు బూతు మాటలకు వేదిక అవుతుందని తెలిపారు. రైతు బిడ్డ , చదువు కున్న యువకుడు మన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి అన్నారు. మహిళల మెడలో తాళిబొట్టు కొట్టేసే అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టి తో గెలిపించాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో శాసన మండలి చైర్మన్ బండ ప్రకాష్ , ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నాంచారమ్మ జాతరకు వేళాయే

వెంకటాపూర్(రామప్ప) మే 22 మేజర్ న్యూస్ సూర్య: ఎనిమిది వందల సంవత్సరాల క్రితం తెలుగు మాట్లాడే ప్రజలందరినీ ఏకం చేసి పరిపాలించిన కాకతీయ రాజుల కాలంలో రామప్ప దేవాలయం తో పాటు అద్భుత శిల్ప సంపదతో నిర్మించబడింది ఎరుకల నాంచారమ్మ ఆలయం . ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పచ్చని పంట పొలాల మధ్య నిర్మించిన నాంచారమ్మ ఆలయం(పంచకూటాలయం) కాల క్రమంలో పూజలకు నోచుకోక నిరాదరణకు గురైంది. పురావస్తు శాఖ అధికారులు అభివృద్ధి పేరుతో పునర్నిర్మాణం చేస్తామని ఆలయాన్ని విప్పి కుప్ప పెట్టారు. సమీపంలోని చెంచు కాలనీ అటవీ ప్రాంతంలో కొన్ని



శిల్పాలు, మరికొన్ని రామానుజాపూర్ గ్రామ శివారులో చిందరవందరగా పడేశారు. ఎంతో విశిష్టత కలిగిన ఆలయం వద్ద తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు ఆధ్వర్యంలో 8 సంవత్సరాలుగా ప్రతిఏటా వైభవంగా జాతర నిర్వహిస్తున్నారు.

## వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున జాతర

ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున ఎరుకల నాంచారమ్మ జాతర వైభవంగా జరుగుతుంది. 2018లో మొదటిసారి జాతర నిర్వహించగా ఈసారి మే 23న జాతర నిర్వహించనున్నారు. దేవుళ్ళకి ఎరుక చెప్పిన ఘన చరిత్ర కలిగిన నాంచారమ్మ ను దర్శించుకునేందుకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి ఎరుకల కులస్తులు భారీగా తరలిరానున్నారు. జాతర మొదటి రోజు లక్ష్మీదేవి పేట గ్రామం నుంచి ఎరుకల కులస్తులు సంప్రదాయబద్ధంగా వస్తున్న ఆచారాల ప్రకారం డప్పు చప్పుళ్ళ మధ్య నైవేద్యం తీసుకువస్తారు. రామానుజాపూర్ గ్రామంలో కోలాటాలు వివిధ వేషధారణలతో ఉన్న ఎరుకల కులస్తులు తమ వైవిధ్యాన్ని చూపిస్తారు. లిపిలేని వీరి భాష ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది నాంచారమ్మకు మొక్కులు చెల్లించిన తర్వాత నాంచారమ్మ వేషధారణతో ఉన్న ఎరుకల యువతులు, మహిళలు, వృద్ధుల వద్ద ఆసక్తి ఉన్నవారు సోది చెప్పించుకుంటారు. యువకులు ఏకలవ్యుని వేషధారణలో కనిపిస్తారు. ఐదు రోజులపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే స్థానిక భక్తులు నాంచారమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. తిరుగువారం



రోజు ఎరుకల కులస్తులు నాంచారమ్మకు ప్రత్యేక మొక్కులు చెల్లించడంతో జాతర ముగుస్తుంది.

## అధికారులు సౌకర్యాలు కల్పించేనా..?

8 సంవత్సరాలుగా జాతర జరుగుతుండగా ప్రతిసారి జాతరకు వచ్చే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో మాత్రం అధికారులు ప్రతిసారి నిర్లక్ష్యం చూపుతున్నారు. వేసవి కాలం కావడంతో కనీసం తాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు వైద్య సౌకర్యం కల్పించేలా అధికారులు చొరవ చూపాల్సి ఉంది. ప్రధాన రహదారి నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న నాంచారమ్మ జాతరకు ప్రస్తుత జిల్లా కలెక్టర్ రోడ్డు సౌకర్యం కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపారు. ఆలయానికి చెందిన భూమి కొంత అన్యాయక్రాంతం కాగా భూమిని రక్షించి చుట్టూ ప్రహరీ నిర్మించేలా అధికారులు చొరవ చూపాల్సి ఉంది. ప్రతి ఏటా జరిగే జాతరకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో

# రెండు పాడి గేదలు మృతి

### సమస్యల పరిష్కారానికి చొరవ చూపని అధికారులు

### వర్షాకాలం సమీపిస్తున్న విద్యుత్ లైన్ల, రిపేరును మరిచిన అధికారులు

తొర్రూర్ మార్చ్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మండలంలోని నాంచారి మడూర్ గ్రామంలో, బంగారు సోమయ్య అనే రైతు బుధవారం ఉదయం తన రెండు పాడి గేదలని మేపుటకై తన పొలంలోకి వెళ్ళినాడు. రోజు లాగానే వెళ్ళిన బంగారు సోమయ్య. పొలంలో తెగిపడ్డ కరెంటు వైర్లను చూసుకోలేదు. పాడి గేదలు మేత కొరకై అటు వెళ్ళి విద్యుత్ వైర్లు తగిలి మృత్యువాత పడ్డాయి. అది గమనించిన బంగారు. సోమయ్య, అరుపులతో చుట్టుపక్కల వాళ్ళని పిలుసుకొని, వాటిని చూసి బోరుణ ఏడ్చినాడు. తనకు జీవనాధారమైన రెండు పాడి గేదెలు, మృతి చెందడంతో తనకు జరిగిన అన్యాయాన్ని విలేకరుల దృష్టికి తీసుకువచ్చి ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయ సహకారాలు అందించాలని కోరినారు. అధికారుల నిర్లక్ష్యానికి గురైన తన పాడి గేదెలకు తగిన న్యాయం చేయాలని కోరినారు కోరుతున్నారు. కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు రెండు పాడి గేదలు మృత్యువాత పడ్డాయి, పొరపాటున ఎవరైనా తగిలి మృతిచెందితే ఎంత నష్టం జరుగును వారి కుటుంబ సభ్యులను ఎవరు ఆదుకుంటారు అని ఎప్పటికైనా విద్యుత్




అధికారులు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరినారు. ఈ సమస్యకు విద్యుత్ అధికారులు ఎలాంటి న్యాయం చేస్తారో వేచి చూడవలసిన పరిస్థితి.



## మానవత్వం చాటుకున్న కేటీఆర్



గీసుగొండ మే22 మేజర్ న్యూస్ (సూర్య): ఎమ్మెల్సీ ఉపఎన్నిక ప్రచార నిమిత్తం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి నర్సంపేట వెళ్తున్న మార్గంలో గీసుగొండ మండలం ధర్మారం వద్ద అంజయ్య (55) అనే వ్యక్తి యాక్సిడెంట్ కు గురై కిందపడి ఉండటంతో అతన్ని గమనించిన మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే కారు దిగి తన కాన్వాయ్ లోని ఎస్కార్ట్ కారులో అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## కల్తీ విత్తనాలు అరికట్టాలి

### తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి... పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి వీరగోనిశంకరయ్య



గీసుగొండ మే22 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఉమ్మడి వరంగల్ జిల్లాల సమావేశం జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి సాయిలు అధ్యక్షతన జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి వీరగోని శంకరయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాలవర్షాలతో పంటలు దెబ్బతిన్నాయని,తడిసిన మొక్కజొన్న,వరి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రానున్న ఖరీఫ్ సీజన్లో సంబంధిత వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలను మార్కెట్లోకి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టి నకిలీ విత్తనాలను అరికట్టాలని పేర్కొన్నారు.నష్టపోయిన ఇతర పంటలకు ప్రభుత్వం స్పందించి,క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మడ్డి రాజారామ్, కోటసాయిలు ఎండి పాషా,రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన ఎంపీడీవో గోవిందరావు



చెన్నారావుపేట మే 22 (సూర్య మేజర్ న్యూస్): అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను చెన్నారావుపేట ఎంపీడీవో గోవిందరావు పరిశీలించారు. బుధవారం చెన్నారావుపేట గ్రామ శివారులోని జల్లి కాలని ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలను పెంచాలని తెలిపారు. ఈ పనులను త్వరితగతిగా జూన్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని తెలిపారు. టాయిలెట్స్, విద్యుత్ పనులను పరిశీలించి వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ సూపరిండెంట్ దయాకర్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు మాదురి, వివోఏ కోమల, సీఆర్పీ సంపత్, మెసెంజర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## గీసుగొండలో వైభవంగా శ్రీ నృసింహ జయంతి వేడుకలు

గీసుగొండమే 22 మేజర్ న్యూస్ (సూర్య) శ్రీ నృసింహ జయంతి పర్వదినం సందర్భంగా చారిత్రక నేపథ్యం ఉన్న గీసుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టపై శ్రీ నృసింహ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం మురళీకృష్ణ ఆచార్యులు,పాకాల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం ,హోమం,పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి - మంజుల దంపతులు,కమిటీ సభ్యులు రామా కుమారస్వామి -విజయ, బండారు నరేందర్ - శోభారాణి దంపతులు,ఆకర్ణకంటి రాంమూర్తి,హనుమాన్ దీక్షాధారులు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ గణపతి మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం



గీసుగొండ మే 22 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ ధర్మారం15వ డివిజన్ లో శ్రీ గణపతి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నా రు. గౌరవ అధ్యక్షులుగా పొడాల మల్లయ్య,అధ్యక్షులుగా నా సం మల్లేశం,ఉపాధ్యక్షులు ఆరే శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గోపాల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మొట్టు శ్రీనివాస్ ,కోశాధికారి పొడాల లింగమూర్తి, కార్యవర్గసభ్యులు కొట్టేకు మారస్వామి, పొడాలనాగరాజు,బండారి యుగంధర్,బండారి రాజేందర్,బొల్లం అశ్విని ఎన్నికయ్యారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### పసర సీఐ శంకర్



గోవిందరావుపేట, మే 22 (మేజర్ న్యూస్ సూర్య): నకిలీ విత్తనాలు పురుగుమందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని పస్రా సిఐ శంకర్, ఎస్సై అచ్చ కమలాకర్ లు మండలంలోని పెస్టిసైడ్ ఫెర్టిలైజర్ దుకాణదారులకు సూచించారు. రానున్న ఖరీఫ్ ను దృష్టిలో ఉంచుకొని బుధవారం పస్రా సిఐ శంకర్, ఎస్సై హత్య కమలాకర్లు మండలంలోని విత్తన, పురుగు మందుల వ్యాపారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పసర సీఐ హాజరు అయి వ్యాపారులకు తగు సూచనలు చేయడం జరిగింది. ఖరీఫ్ లో రైతులు అధిక మొత్తంలో సాగు చేయడంను దృష్టిలో ఉంచుకొని విత్తన వ్యాపారులు మేలైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, అమ్మిన ప్రతి పాకెట్ కు సరి అయిన బిల్లులు ఉండాలని చెప్పారు. తప్పకుండా తమ దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, నాసిరకం విత్తనాలను, గడువు తీరిన మందులను రైతులకు అమ్మితే ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియచేసారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి పొందిన విత్తన కంపెనీలు అమ్మే విత్తనాలను మాత్రమే మార్కెట్ లోకి తేవాలని , బోగస్ కంపెనీలు అమ్మే వాటిని ప్రోత్సహించ కూడదు అని, అన్ని రకాల పరీక్షలు విజయవంతం అయిన వాటిని మాత్రమే రైతులకు చేర్చడం విత్తన వ్యాపారుల బాధ్యత అని తెలియచేసారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

### ఈ ఎన్నికలు ఒక బ్లాక్ మెయిలర్ కి ఒక విద్యావంతుడికి మధ్య జరుగుతున్న పోటీ



పెద్ద వంగర 22సూర్య మేజర్ న్యూస్: పెద్ద వంగర మండల పార్టీ ఆఫీస్ లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు వినే ఇప్పటికే ప్రజలు మోసపోయారు, కానీ రానున్న గ్రాడ్యుయేట్ ఎలక్షన్ లో అందరూ గ్రాడ్యుయేట్స్ కూడా ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సోషల్ మీడియా వేదికగా చేసుకుని తాను ఒక ప్రశ్నించే గొంతు కానీ చెప్పి ప్రజల్లోకి వెళ్లిన వ్యక్తి అదే సోషల్ మీడియాని అడ్డం పెట్టుకొని జోరుగా బ్లాక్మెయిల్ దందాలు చేసి డబ్బులు వసూలు చేసాడు, కానీ నేడు అదే సోషల్ మీడియా వేదిక తాను చేసినటువంటి అక్రమాలు బ్లాక్మెయిల్ దందాలు అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న తీరు మనం చూస్తూనే ఉన్నాం, కాబట్టి ఇలాంటి వ్యక్తులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రతి ఒక గ్రాడ్యుయేట్ మీద ఉంది, కాబట్టి అద్భుతమైన వాగ్దాటి పోరాటపటిమ,ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మీద ఉంది ఈ సమావేశంలో ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు వారి వెంట రసమయి బాలకిషన్, చల్మెడ లక్ష్మీనరసింహారావు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్‌లు రైతులకు అందుబాటులో ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, సూర్యప్రతినిధి మే 22 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రాలలో రైతులకు టార్పాలిన్ లు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుదవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్ జితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో సమస్యలు ఉన్నాయా, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అనే అంశాలను స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఏ ఒక్క రైతు కూడా అధైర్యపడవద్దని తెలిపారు. అకాల వర్షాల కారణంగా ప్రతి కేంద్రంలో టర్పాలిన్ లు అందుబాటులో ఉండాలని ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు సూచించారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆ దిశగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బంది కలుగుతే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ బి.రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, గోవిందరావుపేట తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీవో, ఎంపీఓ, తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్ తో ఆరు దుక్కిటేద్దులు మృతి

### విద్యుత్ తీగలు తెగి పడటంతో ఘటన



డోర్నకల్ మే 22 మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలంలో మేతకు వెళ్లి ఆరు దుక్కిటేద్దులు,కోడే దుడే మృతి చెందిన ఘటన మన్నెగూడెం గ్రామంలో చోటుచేసుకుంది.మేతకు వెళ్లిన ఆవులు విద్యుత్ తీగలు తెగిపడి ఉండటంతో అక్కడికక్కడే మృతిచెందాయి.విషయం తెలుసుకున్న రైతులు బోరున విలపించారు.ఆవుల విలువ సుమారు 3 లక్షలు ఉంటుందని రైతులు తెలిపారు.ఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత రైతులుతేజవత్.సోమ్లా,సామ్య, భాస్కర్, వీరు కుటుంబాలను పరామర్శించిన డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రునాయక్ రైతులకు పరిహారం అందించేందుకు ప్రయత్నం చేస్తమని వారికి ధైర్యం కల్పించారు.రానున్నది వర్షకాలం కావున విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉండటం మరియు తెగిపడిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి గ్రామంలో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను సవరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాలం.రవీందర్ రెడ్డి పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,వెంకన్న, కరుణాకర్, ఉప్పలయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్, ఖమ్మం నల్గొండ, ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

### జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ, వల్లెపు రంజిత్



కొత్తగూడ మే 22 (మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు. కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి, తీన్మార్, మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలనిమహబూబాబాద్ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ వల్లెపు,రంజిత్,పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్నను పట్టభద్రులంతా అండగా నిలవాలని కోరారు. అసెంబ్లీ లోక్ సభ ఎన్నికల్లో కార్యకర్తలు ఎలాగైతే పనిచేశారు అదేవిధంగా తీన్మార్ మల్లన్న విజయం కోసం కృషి చేయాలని అన్నారు ఈ నెల 27 న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పై అనుసరించాల్సిన వ్యూహాల పై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయన దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజల కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టే తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని కోరారు.



## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వొడితల ప్రణవ్

గీసుగొండ మే22 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మరియాపురం గ్రామంలోని నక్షత్ర ఫంక్షన్ హాల్ లో వరంగల్,ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.సమావేశానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ వొడితల ప్రణవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పనిచేసిన అనుభవంతో ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పట్టభద్రుల ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసేలా కృషిచేయలని తెలిపారు. కార్యక్రమంలో కూడా ఛైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, టీ.పి.సి.సి కో ఆర్డినేటర్ గాదె దయాకర్,జిల్లా అధికార ప్రతినిధి,నియోజకవర్గ అధికార ప్రతినిధి,15,16డివిజన్ల అధ్యక్షులు,సమన్వయ కమిటీ సభ్యులు,గ్రామపార్టీ అధ్యక్షులు,ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గోల్ మెడలిస్ట్ కావాలా

# బ్లాక్ మెయిలర్ కావాలా

రైతులు నాట్లు వేసే సమయంలో మేము రైతు బంధు ఇచ్చాం

ఓట్లు వచ్చినప్పుడే కాంగ్రెస్ రైతు బంధు ఇస్తుంది

6 గ్యారంటీలలో ఒకటి తప్ప ఏమి అమలు చేయాలె

ప్రజలు మార్పు కోరుకున్నారు.. ఇదేనా మార్పు

మేము చేసిన అభివృద్ధి చెప్పలేక పోయాం.. అందుకే ఓడాం

భారాస వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు



నర్సంపేట మే 22 మేజర్ న్యూస్ (సూర్య ): ప్రస్తుతం జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే నాయకుడికి ఓట్లు వేయాలని, అంతే గానీ బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తులకు వేయొద్దని, మీకు గోల్ మెడలిస్ట్ నాయకుడు కావాలా.. లేక బ్లాక్ మెయిలర్ నాయకుడు కావాలా... అని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బుధవారం పట్టణం లోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల సమావేశం లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే వైపుగా ఓట్లేయాలన్నారు. మీకు గోల్ మెడలిస్ట్ కావాలా, బ్లాక్ మెయిలర్ కావాలా తేల్చుకోవాలనికేటీఆర్ సూచించారు. భారస అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని,మళ్లీ మోసపోతే గోసపడుతారని,రాష్ట్ర వ్యాప్తంగా మార్పు మార్పుఅంటే ఏమైందని ప్రశ్నించారు. గతంలో మాపైనిరుద్యోగులు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారని, 10ఏండ్లలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కెళ్ళ 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణఅని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ వల్ల విద్యార్థులకు,నిరుద్యోగులకు లాభం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో భాగంగా డిసెంబర్ 9న రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని రైతులకు హామీ ఇచ్చాడు.ఇప్పటికే ఆరు నెలలు గడుస్తున్నా ముఖ్యమంత్రి అయిన మొదటి రోజె రుణమాఫీ మీద సంతకం పెడతా అని మోసం చేసిన రేవంత్ రెడ్డిని ఏం చేయాలో ప్రజలు ఆలోచించండి. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు 10వేల రైతుబంధు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 15 వేల రూపాయల రైతు భరోసా ఇస్తానని ప్రకటించారు. నేటికి ఆరు నెలలైనా ఇంతవరకు ఏ గ్యారెంటీని అమలు చేయని నిస్సహాయక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు నాట్లు వేసే ముందే రైతుబంధు పడేది కానీ కాంగ్రెస్ హయాంలో ఓట్లు వేసే ముందు మాత్రమే రైతుబంధు పడుతుంది, ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన మార్పు.రైతులను, ఉద్యోగులను గ్రాడ్యుయేట్లను, సమస్త ప్రజానీకాన్ని హామీలతో మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్.

రేవంత్ రెడ్డి ఎలక్షన్లో హామీలలో భాగంగా వరి ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని గెలిచి ఇప్పుడు సన్న బియ్యం పండించిన రైతులకు మాత్రమే క్వింటాలకు 500 బోనస్ ఇస్తానని చెప్తున్నాడు.కెసిఆర్ ప్రభుత్వంలో 2 లక్షల గవర్నమెంట్ ఉద్యోగాలు ఇచ్చింది. కానీ ఇచ్చిన ఉద్యోగాలను ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యాం.పదేళ్ల కాలంలో అధికంగా గవర్నమెంట్ ఉద్యోగులను తీసుకు వచ్చింది, భారతదేశంలో కేవలం తెలంగాణల బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే. చేసిన అభివృద్ధిని



చెప్పుకోవడంలో మేము ఫెయిల్ అయ్యాము. భారతదేశంలోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ జీతాలు తీసుకుంటున్నారు, తెలంగాణ గవర్నమెంట్ ఉద్యోగులు.73 శాతం జీతాలు పెంచిన మొదటి తారీకు జీతాలు వేయలేదని ఉద్యోగులు మాకు ఓటు వేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటులో ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేక ప్రజలను మోసం చేస్తుంది.నోటిఫికేషన్ ఇవ్వకుండా ఇంటర్వ్యూ పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల ఉద్యోగాలు ఇచ్చాము అని చెప్పుకొని తిరుగుతుంది.

### ఏనుగుల రాకేష్ రెడ్డి గెలిపించండి

గ్రాడ్యుయేట్ ఓటర్ మహాశయులారా ఆలోచించి మీ అమూల్యమైన ఓటుని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి వేసి గెలిపించగలరని, బిట్స్ పిలానీలో డిగ్రీ పట్టా పొంది గోల్ మెడల్ సాధించి, అమెరికా లో 7 సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉన్నత విద్యావంతుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి ని గెలిపిద్దామా?, లేక బ్లాక్ మెయిలర్, 50 క్రిమినల్ కేస్లున్న మల్లన్నని గెలిపిద్దామా? గ్రాడ్యుయేట్ ఓటర్ లారా మీరే ఆలోచించాలి. శాసనమండలిలో ఉద్యోగుల సమస్యలను, ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటే దమ్మున్న, ప్రశ్నించే గలమున్న ఉన్నత విద్యావంతుని శాసనమండలికి పంపాలంటే మీ అమూల్యమైన గ్రాడ్యుయేట్ ఓటును రాకేష్ రెడ్డికి వేసి గెలిపించగలరని ఈ సభాముఖంగా తెలియజేసుకుంటున్నానని అన్నారు.

### విద్యావంతుడు రాకేష్ రెడ్డి ని గెలిపిద్దాం

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నిరుద్యోగులను నష్టపరిచేలా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరినిఖండించాలని,బీఆర్ఎస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస రెడ్డి, ఒడిసిఎంస్ చైర్మన్ రామస్వామి నాయక్, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, భారస నాయకుడు రాయిడి రవీందర్ రెడ్డి, నాగేల్లి వెంకట నారాయణ గౌడ్, శానబోయిన రాజకుమార్, గోనె యువరాజు, భారస కౌన్సిలర్లు, నాయకులు, పట్టభద్రులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

ములుగు, సూర్యప్రతినిధి మే 22 (మేజర్ న్యూస్): రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. గతంతో పోలిస్తే ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ఐకేపీ సెంటర్ల పెంచి సులువుగా రైతులు అమ్ముకునేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని గత ఏడాదితో పోలిస్తే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొనుగోల్లు ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణకు జిల్లాకొక ఐఏఎస్ ను నియమించి ఎప్పటికప్పుడు సమీక్ష తరుగు, తాలు పేరుతో కోతలు లేవు.. గతంలో ప్రతి క్వింటాకు 7 నుంచి 10 కేజీల వరకు తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ.. ఈ దఫా మిల్లర్ల దోపిడీ పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపడంతో కోతలకు మిల్లర్ల స్వస్తి .దీంతో ప్రతి కింటా పై రైతుకు 150 నుంచి 200 రూపాయల వరకు అదనపు లబ్ధి చేకూరేలా పకడ్బందీగా ప్రభుత్వం పని చేస్తుంది రైతులు పంట అమ్ముకున్న ఐదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు. గతంలో 45 రోజులు పెట్టేది. రైతు ఎంతో వడ్డీ నష్ట పోయేవాడు. కానీ ఇప్పుడు కేవలం 5 రోజుల్లోనే రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుంది దీంతో రైతుకు వడ్డీ వ్యాపారుల వేధింపులు లేవు. వడ్డీలు కట్టాల్సిన అవసరం లేదు. ఆత్మగౌరవంతో ఇప్పుడు రైతు బతుకుతున్నడు. కెసిఆర్ ప్రభుత్వంలో ఫాసల్ బీమా యోజన లేదు. ఉంటే కనీసం పంట నష్టపరిహారం వచ్చేది. అయినప్పటికీ కాంగ్రెస్ రైతు ప్రభుత్వం కాబట్టి పంట నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ అందిస్తోంది తడిచిన ధాన్యాన్ని సైతం ఈ ప్రభుత్వం సేకరిస్తుంది. గతంలో కల్లాల్లో వరికుప్పలమీద రైతులు గుండె పగిలి చనిపోయారు. మాది రైతు ప్రభుత్వం అని తెలిసి రైతులు గుండె ధైర్యంతో బతుకుతున్నారు. తెలంగాణలో సన్న వడ్ల సాగును పెంచేందుకు 500 బోనస్. తెలంగాణలో దొడ్డు వడ్లు తినడం చాలా తగ్గిపోయింది. గత ప్రభుత్వంలో సన్న బియ్యం పేరుతోటి దొడ్డు వడ్లనే పాలిష్ చేసి అంగన్వాడీలకు, మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించేవారు. అలా కాకుండా పేదలు కూడా పెద్దోళ్లు తినే సన్న బియ్యం తినాలనే సంకల్పంతో రేషన్ దుకాణాల్లో కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని పెట్టుకుంది. కానీ ఇతర రాష్ట్రాల నుంచి సన్నబియ్యాన్ని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. అందుకే మనం దొడ్డు




వడ్లు అమ్ముకొనుడెంది, సన్న వడ్లు కొనుక్కునుడేంది. మనమే మనకు అవసరమైనంత సన్న వడ్లను ఉత్పత్తి చేసుకునేందుకు ఈ బోనస్ పథకాన్ని ప్రవేశపెట్టాము. నాట్లేసుకునే సమయం దగ్గర పడుతుంది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన ఈ స్కీమును ప్రవేశపెట్టాము. భవిష్యత్తులో దొడ్డు వడ్లకు కూడా ఈ స్కీములు వర్తింప చేస్తాము. దొడ్డు వడ్లకు 500 రూపాయలు ఇప్పుడు ఇవ్వలేకపోయినా మూడు నుంచి ఐదు రోజుల్లోనే డబ్బులు చెల్లిస్తూ, మిల్లర్ల ధాన్యం కోతను అరికడుతూ ప్రత్యక్షంగా అంతమేరా రైతుకు ఈ ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోంది. అది తెలుసు కనుకనే తెలంగాణ రైతులు నిశ్చింతగా ఉన్నారు. రైతులను కాల్చుకుతిన్న టిఆర్ఎస్ అగ్ర నాయకులు ఇప్పుడు రైతుల పేర నాటకాలు ఆడుతున్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని 2020లో కెసిఆర్ ప్రకటించారు. ఆ తర్వాత మూడేళ్లు అధికారంలో ఉన్న నయా పైసా బోనస్ ఇయ్యలేదు అందుకే కేసిఆర్ ను ఓడగొట్టి రైతులు ఇంట్లో కూర్చోబెట్టారు. ఇది ప్రజా ప్రభుత్వం. ఎక్కడ దుబార చేయకుండా.. కెసిఆర్ అస్తవ్యస్థం చేసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. త్వరలో అన్ని హామీలను నిలబెట్టుకుంటాం.అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీల అమలు ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పాము, ప్రారంభించి చూపించాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని హామీలను పూర్తి చేసి తీరుతాం మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 22 , మేజర్ న్యూస్: వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి ,వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లపై ఉప ఎన్నికలు జరిగే జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికకు సంబంధించి చేసిన ఏర్పాట్లపై సీఈవో అడగగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పరిధిలో 59 పోలింగ్ కేంద్రాలు, ఉన్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సైతం సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని, వీరందరికీ మొదటి విడత శిక్షణ కార్యక్రమాలను సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికను ఆషామాసిగా తీసుకోవద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఎన్నికలలో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం సరఫరా చేసిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్, ఇండెలిబుల్ ఇంకు లు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున ఎం ఎల్ సి ఎన్నికలలో ఓటరు ఎడమ చేయి మధ్య వేలుకు ఇండెలిబుల్ ఇంక్ మార్కు చేయాలని, ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బయట ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా ఓటర్లు ఓటు ఎలా వేయాలో ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో సిపి అంబర్ కిషోర్ ఝా, ,రెవెన్యూ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్, ట్రైని ఐపీఎస్ శుభం, కాలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అభినందించిన మంత్రి కొండా సురేఖ



గీసుగొండ మే22మేజర్ న్యూస్ (సూర్య )గచ్చిబౌలి స్టేడియంలో జరిగినటువంటి నృత్య కళ ప్రదర్శనలో గిన్నిస్ రికార్డులో చోటు సాదించినటువంటి చిన్నారులను మంత్రి కొండా సురేఖ అభినందించారు. గీసుగొండ మండల వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్ ఆధ్వర్యంలో శ్రీనిధి నృత్య కళాక్షేత్రం ఏర్పాటు చేశారు.నృత్యకళ ప్రదర్శనలో అవార్డు పొందిన సందర్భంగా గురువు పసుపులేటి సరిత శ్రీనివాస్,వారి శిష్య బృందం మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు.

# సప్లమెంటరీ పరీక్షలు విద్యార్థులకు వరం



జనగామ. మే22 (మేజర్ న్యూస్)సూర్య: ఈనెల 24వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు విద్యార్థులకు వరం లాంటివని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆంజనేయరాజు పేర్కొన్నారు.బుధవారం జనగాం జిల్లా కలెక్టరేట్లోని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సదరు శాఖ అధికారి ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలపై పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుండి నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 2384 మంది హాజరవుతుండగా జనరల్ 1879మంది, ఒకేషనల్ కోర్సు క్రింద 505 మంది ఉన్నట్లు తెలియజేశారు. వీరికి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు 1606 మంది హాజరవుతుండగా జనరల్ 1230మంది, వృత్తి విద్య కోర్సుల కింద 376 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో 11 కేంద్రాలలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయన్నారు.గవర్నమెంట్ జూనియర్ కాలేజీలలో 6 పరీక్ష కేంద్రాలు,సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో 3 పరీక్షకేంద్రాలు ,ప్రైవేటు,అన్ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.అలాగే ప్రాక్టికల్స్ జూన్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు 11 మంది చీఫ్ సూపరింటెండెంట్లు 11 మంది డిపార్ట్మెంట్ అధికారులు ఇద్దరు అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు ఒక కస్టోడియన్ ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీం మరొకటి సిట్టింగ్ స్క్వాడ్ టీం నియమించడం జరిగిందన్నారు.పరీక్ష కేంద్రాలలో సెల్ ఫోన్స్ ఎలక్ట్రికల్ గాడ్జెట్స్ కు అనుమతి లేదన్నారు.సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పరీక్షలు నిర్వహణ సమయంలో వైద్య శిబిరం ఏర్పాటు తోపాటు త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లాలో వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ

### జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి



జనగాం,మే 22 మేజర్ న్యూస్(సూర్య): జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి, గంగాపురం,చిన్నరాంచర్ల, కేసిరెడ్డిపల్లి పీపీసీలు, నర్మెట మండలంలోని వెల్దండ పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం,రఘునాథపల్లి మండలంలోని అశ్వారావుపల్లి,వెల్ది ఐకేపీ కొనుగోలు కేంద్రాలు, చిల్పూరు మండలంలోని నష్కల్ పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లో వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం తగదన్నారు. ఓపీఎంఎస్ లో కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.అనంతరం బచ్చన్నపేట మండలంలోని ధాన్యలక్ష్మి రైస్ మిల్,నర్మెట మండలంలోని శ్రేష్ఠ రైస్ మిల్, రఘునాథపల్లి మండలంలోని శ్రీనివాస రైస్ మిల్, కంచనపల్లిలోని జేఎంజే, రాజరాజేశ్వరి,నిడిగొండలోని మహాలక్ష్మి రైస్ మిల్లులను సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా ఎలాంటి అలసత్వం వహించరాదని, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కి తరలించే సీఎంఆర్ బియ్యం రోజువారీ లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు.ఈ కేంద్రాల పర్యవేక్షణలో డీఆర్డీఓ మొగులప్ప, డీఎం సీఎస్ ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్,దేవా తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులను కలిసిన బీజేపీ శ్రేణులు



నర్సంపేట మే 22 మేజర్ న్యూస్ (సూర్య ): వరంగల్ –ఖమ్మం –నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులను, ప్రైవేటు టీచర్లని, డాక్టర్స్, అడ్వకేట్లని, పట్టభద్రులందరినీ కలిసి రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి క్రమ సంఖ్య 1 పై మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో₹ గెలిపించాలని పట్టణం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా కో- కన్వీనర్ కూనమల్ల పృధ్వీరాజ్, పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, బూత్ అధ్యక్షులు చిలువేరు అన్వేష్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## భీమదేవరపల్లి మండలంలో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

భీమదేవరపల్లి మే 22 మేజర్ న్యూస్: భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా రేణుక ఎల్లమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు ప్రతి గ్రామంలో మహిళలు ఇంటి నుండి బోనం ఎత్తుకొని ఎల్లమ్మ దేవాలయం వరకు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్లతో ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు ముల్కనూర్ లోని గౌడ కులస్తులు పెద్ద ఎత్తున రాత్రి 7 గంటల నుండి 11 గంటల వరకు బోనాల తో మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు ముల్కనూర్ గ్రామంలో పెద్ద కోలాహలంతో డప్పు కళాకారుల ఆటపాటలతో గ్రామం అంతా సందడిగా మారింది.



## జీవవైవిధ్య రక్షణే..జీవ రక్షణ..

### ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్



నర్సంపేట మే 22 మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణంలోని ప్రభుత్వ అటవీ క్షేత్ర కార్యాలయ ఆవరణలో స్థానిక స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్ చేతుల మీదుగా జీవ వైవిధ్య పరిరక్షణ కు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈసందర్భంగా రవికిరణ్ మాట్లాడుతు జీవ వైవిధ్య పరిరక్షణ కొరకు సమాజంలోని ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, భూమి పైన జీవ రాశుల మనుగడకు జీవ వైవిధ్యం తప్పనిసరి అవసరమని, జీవవైవిధ్య రక్షణే జీవ రక్షణ అని తెలిపారు. పర్యావరణ పరి రక్షణ కొరకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్,స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, నాగేల్లి సారంగం గౌడ్, మొగిలిచర్ల రాము, సేవక్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు చంద్రమౌళి, నార్య, బేస్ క్యాంపు నాగరాజు, ఫారెస్ట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి



చెన్నారావుపేట మే 22 (సూర్య మేజర్ న్యూస్): తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని చెన్నారావుపేట కాంగ్రెస్ నాయకులు కుండె కుమార స్వామి, జోరు వీరయ్య, బొంత శ్రీనివాస్ లు కోరారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో పట్టభద్రుల ఇళ్లలోకి వెళ్లి మీ మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న బరిలో నిలిచాడని పట్టబద్రులు అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

# కౌంటింగ్కు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి

### రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ టౌన్, మే 22, మేజర్ న్యూస్: సాధారణ లోకసభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎటువంటి లోటుపాట్లకు తావీయరాదని రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తో కలసి కౌంటింగ్ ఏర్పాట్లు, లెక్కింపు బందోబస్తు పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలన్నారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ పరిధిలోని 7 అసంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లో జరగనున్న దృష్ట్యా కౌంటింగ్ కేంద్రాల్లో బారికేడింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. మీడియా సెంటర్ కు ప్రత్యేక హాల్ వసతులు, టెలిఫోన్ ఎల్ఈడి స్క్రీన్ ఇంటర్నెట్ ఏర్పాటు చేయాలన్నారు. రవాణా కోసం డైరీ కేసులు ఏర్పాటు చేసుకోవడం ప్రవేశద్వారం మళ్ళింపు కోసం భోజన, టాయిలెట్స్ సక్రమంగా ఏర్పాట్లుప్రత్యేక కార్యచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు కలిగిన వ్యక్తులను మాత్రమే అనుమతించాల న్నారు.ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ వద్దనే కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తొలుత ఈవీఎంలను కౌంటింగ్ రూములకు షిఫ్ట్ చేసి కౌంటింగ్ ప్రారంభిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్కు ప్రత్యేక టేబుల్లను ఏర్పాటు చేసి తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపును పూర్తి చేస్తామన్నారు. కౌంటింగ్ సెంటర్లో ప్రతి అసంబ్లీ సెగ్మెంట్ కు టేబుల్స్ ఏర్పాటు చేసి ఇందుకు సంబంధించిన సిబ్బంది విధులు కేటాయింపునకు మూడు దశల్లో ర్యాండమైజేషన్లు నిర్వహించి టేబుల్ వైజ్ సిబ్బందిని మూడో ర్యాండమైజేషన్లో ఎంపిక చేసయనున్నట్లు తెలిపారు. వీరిలో కౌంటర్ సూపర్వైజర్స్, మైక్రో అబ్జర్వర్లు, కౌంటర్ అసిస్టెంట్లు ఉంటారని తెలిపారు. వీరందరికీ గుర్తింపు కార్డులను జారీ చేస్తామని, అలాగే సంబంధిత రాజకీయ పార్టీల ఏజెంట్లకు కూడా గుర్తింపు కార్డులను జారీ చేస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రవేశించే వారికి సెల్ఫోన్ అనుమతి ఉండదని, ముందుగానే సెల్ఫోన్ డిపాజిట్ చేసి రసీదు పొందాలని తెలిపారు.



జూన్ 4 ఉదయం ఎనిమిది గంటలకు ఓట్లు లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి రౌండ్కు లెక్కింపు వివరాలను డిస్ప్లే బోర్డు నందు ప్రదర్శించడంతోపాటు, ఎన్ కోర్ నందు అప్డేట్ చేస్తామన్నారు. లెక్కింపు పూర్తయిన అనంతరం ఈవీఎంలను తిరిగి స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచి సీల్ వేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు, ప్రజలు ఓట్లు



లెక్కింపు సజావుగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు.

**ఏనుమాముల మార్కెట్ యార్డులో ఏర్పాట్ల పరిశీలన..**

ఏనుమాముల మార్కెట్ యార్డులో నిర్వహించనున్న వరంగల్ మెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పి ప్రావిణ్య జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పారదర్శకతతో కూడిన ఏర్పాట్ల విషయంలో ఖచ్చితత్వం పాటించే విధానంలో చేపట్టవలసిన వాటిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు స్ట్రాంగ్ రూమ్ వద్ద నిర్వహించే విధులపై చర్చించారు అనంతరం విజిటర్స్ రిజిస్టర్ లో వారు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్ కుమార్ రెడ్డి, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఏ ఈ శ్రీకాంత్ తదితరులున్నారు.

# బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్నను

# చిత్తుగా ఓడించాలి




### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి మే 22(మేజర్ న్యూస్ సూర్య): వచ్చేపట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్న ను చిత్తుగా ఓడించి బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి దయాకర్ రావు కోరారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మండల పార్టీ కార్యకర్తలతో మండల గ్రాడ్యుయేట్స్ తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మెయిల్ తీన్మార్ మల్లన్న ను వదిలించుకోవాలని టికెట్ ఇచ్చిందని అన్నారు కానీ పట్టభద్రులు తెలివైన వారు అని వారు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట మాట్లాడుతుందని ఆ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు పట్టభద్రులు సిద్ధంగా ఉన్నారన్నారు ఎన్నికల ముందు దొడ్డు వడ్లను పండించాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తాను అనడం విడ్డూరంగా ఉందన్నారు ప్రశ్నించే గొంతుగా అని సోషల్ మీడియా ద్వారా వచ్చిన తీన్మార్ మల్లన్న ఇప్పుడు అదే సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదిస్తున్నారని ఆరోపించారు ఇలాంటి వ్యక్తిని ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని పట్టబద్రులను కోరారు విజ్ఞావంతుడైన రాకేష్ రెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గం పట్టబద్రుల ఎన్నికల ఇన్చార్జి చల్మెడ నరసింహారావు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహ నాయక్ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగు కుమార్ నాయకులు ఎండి నయీమ్ ఆకుల సురేందర్రావు పూస మధు మండల కో ఆప్షన్ ఆశరఫ్ నరసయ్య రాజేందర్ సుధాకర్ రెడ్డి సోమన్న తదితరులు పాల్గొన్నారు

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించండి

### పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ



పరకాల, మే 22, మేజర్ న్యూస్: ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ న్యాయవాదులను కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పరకాల కోర్టు ఆవరణ లో న్యాయవాదుల ను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోదా అనిత రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికలల్లో తీన్మార్ మల్లన్న అభ్యర్థిత్వాన్ని బలపరిచి అత్యధిక మెజార్టితో గెలిపిం చాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన క్యూ న్యూస్ ఛానల్ ద్వారా ప్రజల హక్కుల కోసం గొంతెత్తి పోరాటం చేస్తూ బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యుదయయే లక్ష్యంగా పని చేసి లక్షలాది ప్రజల గుండెల్లో కొలువైన తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా గెలిపించి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతు పలకా లన్నారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీను మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఒక విప్లవ కెరటం , ఎగిసి పడే అగ్నిజ్వాల కాదు ఉద్యమాల తుఫాన్ అన్నారు. తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి భారీ మెజార్టితో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ మేరుగు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్గూరి రాజేశ్వర్ రావు, ఎండి రంజాన్ అలీ, న్యాయవాదులు పున్నం రాజిరెడ్డి, లక్కం శంకర్, ఎండి సాభీర్, వెంకటరమణ, రాజేందర్, రాజు, రాజేందర్, రమేష్, సురేష్, వేణుయాదవ్, సూర్యం, రమేష్, ఎండి రఫీ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు

### రాకేష్ రెడ్డికే మొదటి ప్రాధ్యానత ఓటు వేయాలి

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, మే 22, మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హనుమ కొండ లోని ఎమ్మెల్యే ధర్మారెడ్డి నివాసంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి , బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి, జడ్పి చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి వేసి భారీ మెజార్టి తో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. నియో జకవర్గంలో ఓటు హక్కు ఉన్న 15 వేల పట్టభద్రుల ను బీఆర్ఎస్ శ్రేణులు వారిని ప్రత్యేక్షంగా కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గమనిం చాలన్నారు. కాంగ్రెస్ బోగస్ హామిలను , మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్త లకు సూచించారు. ప్రతి క్లస్టర్‌లో ఉన్న గ్రామాలకు ఆ గ్రామాల్లో ఉన్న వారిని భాధ్యులను చేస్తూ ఇంచార్జ్‌లను నియమించాలన్నారు. ప్రతి ఓటరును కలిసి ఓటు అభ్యర్థించాలని , పార్టీ కోసం కష్ట పడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని చెప్పారు. ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన పని లేదని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాన సమాజం, మేధావులు ఆలోచించి ఓటు వేయాలన్నారు. చట్ట సభల్లో నిజాయితీ తో కూడిన తెలంగాణ గళం వినిపించాలంటే ఒక సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన బిడ్డ బిట్స్ పిలానీలో చదివిన విద్యాధికుడైన ఏనుగుల రాకేష్ రెడ్డి కే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పరకాల మాజీ ఎ మ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపు నిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయ కులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకండా

## టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

పరకాల, మే 22, మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియ ను వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం పరకాల వ్యవ సాయ మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో పాటు స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి ధాన్యం





కొనుగోలు కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియ ను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్రెడ్డి, పరకాల ఆర్డిఓ డాక్టర్ కె. నారాయణ , జిల్లా పౌర సరఫరాల శాఖ అధి కారి వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ



పరకాల ,మే 22, మేజర్ న్యూస్: పరకాల మాదారం కాలనిలో కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు చెరుకు సుధాకర్‌ను బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సుధాకర్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చల్లా ధర్మారెడ్డి వెంట పరామర్శించిన వారిలో వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# రియల్ జోరు తగ్గిందా?

**అప్పులు చేసి రూ.కోట్లలో భూములపై పెట్టుబడి**

**ఇటు ప్లాట్స్ అమ్ముడు పోక**

**అటు వడ్డీలు కట్టలేక**

**ఎన్నికల ప్రభావంతో తగ్గిన భూక్రయవిక్రయాలు**

**పసిడి రేట్లు పెరగడంతో బంగారంపై మోజు**

**రండి బాబు రండి అంటున్న రియల్టర్లు**

గీసుగొండ మే 22మేజర్ న్యూస్ (సూర్య) భూముల ధరలు బాగా పెరగటంతో కోకాపేటగా పేరు వచ్చిన కొనాయమాకుల ప్రస్తుతం భూక్రయవిక్రయాల్లో జోరు తగినట్టు కనిపిస్తుంది. వరంగల్ జిల్లాకు కేవలం పది కిలోమీటర్ల దూరంలో ఉన్న గీసుగొండ మండలంలోని కొనాయామకుల నుండి కొమ్మాల వరకు రియల్టర్లు పదుల సంఖ్యలో వెంచర్లు ఏర్పాటు చేశారు. కొనాయమాకుల గ్రామం ఇటు కాకతీయ మెగాటెక్స్ టైల్ పార్క్ కు





అటునగరానికి మధ్యలో ఉండటంతో భూములపై పెట్టుబడి పెట్టడానికి చాలా మంది ఇంట్రెస్ట్ చూపారు. కొనాయమాకుల క్రాస్ వద్ద భూములకు బాగా డిమాండ్ ఉండటంతో రియల్టర్లు కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టి భూములను కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి భారీగా లాభాలు ఆర్జించారు.ఇదే అదనుగా రియల్టర్లు భారీగా రేట్లు పెంచారు.కాగా గత ఐదు నెలల నుండి ఎన్నికల జాతర నడుస్తుండటంతో సేల్స్ తగ్గినట్లు రియల్టర్లు చెప్తున్నారు.దీంతో కొన్ని నెలల నుండి ప్లాట్లు అమ్ముడు పోక రియల్టర్లు ఇబ్బందిపడుతున్నట్లు తెలుస్తుంది.వరంగల్ లో కూడా భూములకు ఇంత ధర లేదని భూముల ధరలు బాగా పెంచడంతో ఈ పరిస్థితి వచ్చిందని మరికొందరు అంటున్నారు.ఎన్నికలు ముగిస్తే మళ్ళీ భూక్రయవిక్రయాలు పుంజుకుంటాయని,పెట్టుబడి సీజన్ కావడం,ఎన్నికల ప్రభావంతో సేల్స్ తగ్గాయని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.కొన్ని వెంచర్లకు అనుమతులు లేక,మరికొన్నిటికి రిజిస్ట్రేషన్ కాకపోవడంతో కొనుగోలుదారులు వెనుకడుగు వేస్తున్నారని, బంగారం ధరలు భారీగా పెడుగుతుండటంతో పసిడి పై పెట్టుబడి పెట్టడం కూడా మరో కారణంగా భావిస్తున్నారు.ఎన్నికలు ముగిసేవరకు పరిస్థితి ఇలానే ఉంటుందా?తరువాత రియల్ జోరు కొనసాగుతుందో వేచి చూడాలి.

# బ్లాక్‌లో పత్తి విత్తనాలు



## పరమేశ్వర సీడ్స్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు

నర్సంపేట మే 22 మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణం లోని పరమేశ్వర సీడ్స్, పలు షాపులలో బ్లాక్ చేసి అధిక ధరలకు పత్తి విత్తనాలను అమ్ముతున్నందున వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నర్సంపేట ఆర్డిఓ కృష్ణ వేణి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలి సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో గల పరమేశ్వర సీడ్స్ యజమాని పత్తి విత్తనాలను బ్లాక్ చేసి కృత్రిమ కొరతను సృష్టించి ఆఖీ2ఖి 7067 గల పత్తి గింజలకు ఒక్క రేటు 864 ఉండగా ప్యాకెట్ కు 1300 రూపాయలకు, అలాగే నాద్ కంపెనీ సాకేత్ 2500 రూపాయల నుండి 3200 రూపాయల వరకు ఒక ప్యాకెట్ చొప్పున బ్లాక్ లో పత్తి గింజలను అమ్మడం జరుగుతున్నది. వెంటనే బ్లాక్ లో అమ్ముతున్న పరమేశ్వర సీడ్స్ యజమానిపై చట్టపరమైన తీసుకో చర్యలు తీసుకోవాలని,అలాగే ప్రతి సంవత్సరం వరంగల్ జిల్లాలో నకిలీ విత్తనాల వలన రైతులు నష్టపోవడం జరుగుచున్నదని,వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేసి నకిలీ విత్తనాలు అరికట్టి రైతాంగాన్ని రక్షించాలని కోరుతున్నామని అన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా రైతుల ధాన్యం తడిసిపోయింది. ఈ ధాన్యాన్ని మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,రైతుల నుండి ధాన్యం కొనుగోలు సందర్భంలో, తేమ పేరుతో క్వింటాకు 5 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను నిలువున ముంచుతున్నారని,ఇలాంటి రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలని,రైతులకు ప్రభుత్వమే నేరుగా విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను ఇన్పుట్ సబ్సిడీ ద్వారా అందించి, రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బొర్రా ఆనంద్, నాయకులు ఈరెల్లి రామచందర్, భూమా అశోక్, బర్ల గౌరయ్య, పిండి బాలకొమురు, అజ్మీర శివరాం, పూల్ సింగ్, శివరాత్రి కుమారస్వామి ఎలకంటి కుమారస్వామి, బోనగిరి సారయ్య, అందె లక్ష్మీనారాయణ, భక్కతట్ల శోభ, భాషబోయిన అనిత,జునుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బొల్లోనపల్లిలో పోలీస్ కళాబృందంచే అవగాహన కార్యక్రమం



భీమదేవరపల్లి మే 22 మేజర్ న్యూస్ : జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ ఆదేశాల మేరకు రాత్రి 7:30 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొల్లోనిపల్లి గ్రామంలో చదువు,రోడ్డు ప్రమాదాలు, డయల్100, బాల్య వివాహాలు, బాల కార్మికులు,సిసి కెమేరాలు,మరియు గుట్కా,గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ముసలి తల్లి తండ్రులను మంచిగ చూసుకోవాలని,తదితర అంశాలపై పాటల ద్వార, మరియు సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శిస్తు1930 సైబర్ టోల్ నంబర్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముల్కనూర్ ఎస్సై సాయిబాబు , హెడ్ కానిస్టేబుల్ ,పోలీస్ కానిస్టేబుల్స్ ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏ ఎస్ ఐ నాగమణి , సభ్యులు, విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్ రాజు, నారాయణ, చిరంజీవి మరియు గ్రామ ప్రజలు మొత్తం 250 మంది,పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు పై అనుచిత వాక్యాలు సరికావు

### రైతుల కష్టాన్ని దోచుకున్నది మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణరెడ్డి

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరు



కాటారం ,మే 22, మేజర్ సూర్య న్యూస్: మంత్రి శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు సరికావని కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి సింగిల్ విండో చైర్మన్ పదవి కాల సమయంలో తాలు పేరుతో రైతులు పండించిన ధాన్యంలో కటింగ్ చేసి రైతుల కష్టాన్ని దోచుకున్నారని తీవ్రంగా విమర్శించారు. అధికారం పోవడంతో రైతులపై నారాయణరెడ్డి ముసలి కన్నీరు కారుస్తూ, రైతును రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నారాయణ రెడ్డి సొసైటీ చైర్మన్ గా ఉన్న సమయం లో రైతులను అనేక అంశాలో ఇబ్బందులకు గురిచేశారని సరైన సమయం లో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం తో రైతులు రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేసి వరధాన్యానికి నిప్పుపెట్టి నిరసన చేసిన విషయాన్నీ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన 5 రోజులలో రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్నారని, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుల పక్షాన నిలిచి ఆదుకుంటాంమని తెలిపారు. మరోసారి మంత్రి శ్రీధర్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తెలిపారు . ఈ కార్యక్రమంలో చీర్ల తిరుపతిరెడ్డి, భూపెల్లి రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, మాజీ ఎంపిటిసి కుమ్మరి అశోక్ లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి మే 22(మేజర్ న్యూస్ సూర్య): ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బుధవారం పరామర్శించి ఓదార్చారు మండలంలోని గట్టికల్ శివార్ పానిష్ తండ కు చెందిన భూక్య సుమలత జయరామ్ తండా కు చెందిన గూగుల్ మారోని లు ఇటీవల మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి వారి ఇండ్లకు చేరుకొని వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారి కుటుంబాలక తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు అనంతరం మండలంలోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన ఇల్లంద వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ పార్టీ సీనియర్ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతని ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు డాక్టర్ల సలహా మేరకు విశ్రాంతి తీసుకోవాలని తెలిపారుఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యానాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి నాయకులు మహేందర్ రెడ్డి కృష్ణారెడ్డి మాచర్ల ప్రభాకర్ గోవర్ధన్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, మే 22, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గుమ్మలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటి ,పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పాల్గొని గ్రామదేవతలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగ్గబడులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మాజీ సర్పంచ్ కంకణాల లలిత బక్కిరెడ్డి, రఘునందన్ రెడ్డి , మాజీ ఎంపిటిసి అశోక్, వెంకట్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల తనిఖీ



జనగాం,మే22 (మేజర్ న్యూస్)సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ధ్యేయంగా నిర్వహిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను జనగాం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తనిఖీ చేశారు.బుధవారం పాలకుర్తి మండలంలో ఎంపిక చేసిన 29 ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదే విదంగా మండలంలోని ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల,కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల పాలకుర్తి లను స్వయంగా పర్యవేక్షణ చేసి పలు సూచనలు చేశారు.జూన్ ఒకటో తేదీ లోపు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి పాఠశాలలు ప్రారంభించే లోపు సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు.పాఠశాలల అభివృద్ధి పనులను ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నివేదికలు అందించాలని కోరారు.ఈ పాఠశాలల తనిఖీలలో భాగంగా డి ఆర్ డి ఓ మొగిలప్ప,జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు,మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, ఏఈ లు సామంత్,శేఖర్ రెడ్డి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నవీన ప్రధాన ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మకి మొక్కులు చెల్లించుకున్న పెద్ది వెంకట్ నారాయణ గౌడ్-రెడ్ క్రాస్ వైస్ చైర్మన్



భీమదేవరపల్లి మే 22 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మామ పెద్ది వెంకటనారాయణ గౌడ్ బుధవారం నాడు ముల్కనూర్ లోని ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలుగూరు రాజు ఆదరి రవీందర్ చంద్రశేఖర్ గుప్తా మహిళా నాయకురాలు చిదురాల స్వరూప మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్ మీసా మహేష్ మాచర్ల సదానందం తాళ్లపల్లి సదానందం మొదలగు వారు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల రూరల్ మే 22 మేజర్ న్యూస్: నడి కూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన నడికూడ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొట్ల శ్రీను-శృతి కుమార్తె చి..వైష్ణవి నూతన వస్త్రాల పుష్పాలంకరణ కార్యక్రమానికి పరకాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ధర్మారెడ్డి. హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి.(చందు), ప్రధానకార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి,నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెంది
# ధాన్యం అమ్మకం చేయవద్దు




### చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
### రైతుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు
### కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, సూర్యప్రతినిధి మే 22 (మేజర్ న్యూస్): జిల్లాలో వరి ధాన్యం పండించిన రైతులు ఆందోళన చెంది తక్కువ ధరకు ధాన్యం అమ్మకం చేసుకోవద్దని, చివరి గింజ వరకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) సి.హెచ్. మహేందర్ జి, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి లతో కలిసి కలెక్టరు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 50వేల 175 ఎకరాలలో ఒక లక్ష 4,775 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండిస్తున్నారని, రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ఇప్పటికే జిల్లాలో ఎఫ్ సిఐ ద్వారా కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అకాల వర్షాల కారణంగా కొన్ని చోట్ల వరి ధాన్యం తడవగా ఆ ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారని అన్నారు. కొందరు రైతులు కంగారుపడి రైస్ మిల్లర్లకు తక్కువ ధరకే అమ్మకం చేసుకుంటున్నారని విషయం గ్రహించామని, రైతులు ఎవరు వరి ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మకం చేసుకోవద్దని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా ఇప్పటికే వాజేడు మండలం వద్ద ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్ నిత్యం పర్యటిస్తున్నారని మండల స్థాయిలో ఎమ్మార్వో ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేయడం



జరిగిందని వివరించారు. ఈ నెల 19న కురిసిన అకాల వర్షం కారణంగా 7000 మెట్రి క్ టన్నుల వరి ధాన్యం తడిసిందని, తడిసిన 7 వేల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొందరు వ్యక్తులు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వాటిని నమ్మవద్దని రైతులను కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు గురైన 9347416178 అనే హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి వివరించవచ్చని, హెల్ప్ లైన్ వారం రోజులలో 24 గంటలపాటు పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు చేయడానికి సంబంధిత అధికారులతో కృషి చేస్తున్నామని, మొలకెత్తిన వరి ధాన్యంపై ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. విలేకరుల సమావేశంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ బి. రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, డిపిఆర్ఓ ఎండీ రఫిక్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ కార్యాలయంలో విధులు ప్రారంభం

పరకాల రూరల్ మే 22 మేజర్ న్యూస్: నడి కూడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేసిన తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం నుండి రెవిన్యూ విధులు ప్రారంభం కావడం జరిగిందని నడి కూడ రెవిన్యూ పరిధిలో గల రైతులు రెవిన్యూ సమస్యలు ఎలాంటి ఉన్న నూతన తహసీల్దార్ కార్యాలయానికి రావాలని తహసిల్దార్ నాగరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ నూతన నడి కూడ మండల






కేంద్రంలో నూతన తహసిల్దార్ కార్యాలయం చేపట్టడం జరిగిందని బుధవారం నుండి రెవిన్యూ అధికారులు నూతన తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నదాతలకు రెవిన్యూ కు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న నూతన కార్యాలయం కు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.